## క్లుప్తంగా

### సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురంలో అఖండజ్యోతి స్వరూప సూర్య నారాయణస్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్య నారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాల లో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహను మాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తు లు దర్శించుకున్నారు. కాగా వివిధ ప్రాం తాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివ చ్చారు. కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, ఇంద్రారెడ్డి, గిరి, బెలిదె లక్ష్మయ్య, అర్చకులు భీంపాండే, మోనుపాం డే, శ్రీరాంపాండే, భక్తులు పాల్గొన్నారు.

### రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నాగారం :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేడు రైతువేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణకాంత్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేక రులతో మాట్లాడారు. రైతు నేస్తం కార్యక్రమం లో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో నేరుగా మాట్లాడుతారని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు వర్ధమానుకోట, ఫణి గిరి గ్రామాల్లోని రైతువేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల రైతులు హాజరు కావాలని కోరారు.

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం రైతువేదికలో సోమవారం (నేడు) సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారం భించనున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనాలని ఏఈఓ పి.గణేష్ ఆదివారం కోరారు.

**నూతనకల్ :** మండలంలోని తాళ్లసింగారం, మిర్యాల, దిర్శనపల్లి రైతువేదికల్లో నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో మండల రైతులు పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి మురళీబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1031 రైతువేదికల్లో ప్రారం భించే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతు లందరూ పాల్గొనాలని ఆయన సూచించారు.

### దాతల సహకారంతో కల్యాణ మండపం నిర్మాణం



నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ కల్యాణ మండపం

**అర్వపల్లి :** అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ ఆవరణలో హైద రాబాద్‌కు చెందిన ఓ దాత హనుమాన్ దేవాలయం, కల్యాణ మండపాన్ని నిర్మిస్తు న్నారు. హైదరాబాద్‌కు చెందిన రుద్రంగి కిర ణ్‌కుమార్ అనే వ్యాపారి గత కొన్నేళ్లుగా ఈ ఆలయానికి వస్తూ మొక్కులు తీర్చుకుంటు న్నారు. తమ ఇలవేల్పు దైవం కావడంతో ఈ ఆలయంలో హనుమాన్ దేవాలయం, మం డపం, ఆర్చి తదితర నిర్మాణాలు చేపడుతు న్నట్లు దాత తెలిపారు.

### రజక సంఘం కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

**తిరుమలగిరి :** మండల కేంద్రంలో రజక సం ఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా పులిమామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడిగా ఓడపల్లి సోమనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి వెంకన్న, సహాయ కార్యదర్శిగా దామర జల్లయ్య, కోశాధికారిగా పోరెండ్ల వెం కన్న, ప్రధాన కార్యదర్శిగా తట్టు నర్సయ్య, గౌరవ అధ్యక్షుడిగా ఆమనగంటి నర్సయ్య, ముఖ్య సలహాదారులుగా పోరెండ్ల లక్ష్మయ్య, భువనగిరి ముత్తయ్య, మెతుకు అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా యాకయ్య, శేషగిరి, వెం కన్న, నరేష్ ఎన్నికయ్యారు.

### అంగన్‌వాడీ టీచర్‌కు నివాళి

**అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండలంలోని సూర్యానాయక్‌తండా గ్రామపంచాయతీ ఆవాసం వీర్యానాయక్‌తండా అంగన్‌వాడీ టీచర్ బానోతు బూబా(38) ఆదివారం అకాల మరణం చెందారు. ఆమెకు భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కాగా జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి మృతు రాలికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ అనిత, అంగన్‌వాడీ టీచర్లు నివాళులర్పించారు. వారిలో స్వాతిరవీందర్ నాయక్, బిక్కునాయక్, వీరారెడ్డి ఉన్నారు.

# అన్నదాత.. తస్మాత్ జాగ్రత్త !

- నకిలీ విత్తనాలతో పొంచి ఉన్న ముప్పు
- కొనుగోలులో అప్రమత్తత అవసరమంటున్న అధికారులు
- ఆకర్షణీయ ప్రకటనలతో మోసపోవద్దని సూచన

**నాగారం :** ఈ ఏడాది కోటి ఆశలతో అన్నదాతలు వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్ప టికే ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు కొనుగోళ్లు చేస్తూ బిజీగా ఉన్నారు. మార్కెట్‌లో ఆయా ఉత్పత్తులకు సంబంధించి ఆయా కంపెనీల వారు ప్రకటనలతో గ్రామాల్లో రైతులను ఊరిస్తు న్నాయి. విత్తనం కల్తీదైతే మొలకెత్తక ముందే రైతు నష్టపోవాల్సివస్తుంది. విత్తనాలు, ఎరువులు కొను గోలు చేసే ముందు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవడం చాలా అవసర మని అధికారులు పేర్కొంటున్నారు.

**సాగుకు సన్నద్ధం..**

వానాకాలం పంట సాగులో భాగంగా రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ సమ యంలో పలు రకాల కంపెనీలకు చెందిన విత్త నాలు, పురుగు మందుల ప్రచారం ఊపందు కుంది. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు కంపెనీలు ఆకర్షణీయమైన ప్రకటనలు, ప్రచార ఆర్భాటాలతో రైతులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. విత్తుకొద్ది పంట అన్న నానుడిని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విత్తనాల కోసం రైతులు ఆరా తీస్తున్నారు. ఎరువులైన, విత్తనాలై నా రైతులు ఈ సమయంలో చాలా అప్రమత్తమై ఉండాలి. ఒకటికి రెండు సార్లు ఆలోచించి అధికారుల సూచనలతో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడం మంచిది.



నాగారంలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ, ఎస్ఐ

**మోతాదుకు మించితే నష్టాలే..**

రైతులు అధిక దిగుబడులపై కోటిఆశతో విత్తనాల తో పాటు ఎరువులు మోతాదుకు మించి వినియో గిస్తారు. ఇలా చేయడంతో దిగుబడి మాట దేవుడె రుగూ.. నష్టాలనే చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది. పురుగు మందుల విషయంలోనూ మోతాదుకు మించవద్దని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. నేలల స్వభావాన్ని బట్టి పంటల ఎదుగుదల, చీడపీడల ఉధృతి ఉం టుందని చెబుతున్నారు. భూమి పోషకాలను బట్టి ఎరువులు, పురుగు మందులు వేయడం ఉత్తమ మని అధికారులు సూచిస్తున్నారు. ఒకరిని చూసి మరోకరు ఒకేరకం పంట, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వేయకూడదని, ఇలా చేస్తే మొదటికే మోసం వస్తుందని అధికారులు హెచ్చ రిస్తున్నారు.

**కొనుగోలులో జాగ్రత్తలు..**

1.లైసెన్స్‌డ్ దుకాణాల్లోనే ఎరువులను, విత్త నాలను కొనగోలు చేయాలి. కొనుగోలు చేసిన వాటి బిల్లులను, ఖాళీ సంచులను పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా ఉంచాలి.

2.మిషన్‌కట్టుతో ఉన్న ఎరువుల సంచులనే వాడాలి. ఒక వేళ చేతికుట్టుతో ఉంటే సీసం సీల్ ఉందో లేదో చూసుకోవాలి. ప్రామాణిక పోష కాల వివరాలు, ఉత్పత్తి సంస్థ, ఉత్పత్తిదారుడి పేరు ఖచ్చితంగా ఉండాలి.

3.కొనుగోలు సమయంలో డీలర్ రికార్డులో రైతు విధిగా సంతకం చేయాలి. ఎరువుల నాణ్యతపై అనుమానం ఉంటే తక్షణం వ్యవసాయశాఖ అధికారులతో ఎరువులను పరీక్షించుకోవాలి.

4.చిల్లులు పడి చిరిగిన ఎరువుల బస్తాలు కొను గోలు చేయొద్దు. ఇతర పదార్థాలు కలిస్తే ఆ ఎరు వును కల్తీగా గుర్తించాలి.

### లైసెన్స్ ఉన్న డీలరు వద్దే కొనుగోలు చేయాలి



రైతులు స్థానికంగా ఉన్న లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువు లు కొనుగోలు చేయాలి. రైతులు ఇతర ప్రాం తాల్లో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తే ఒకవేళ పంట నష్టం జరిగినప్పుడు నష్టప రిహారం ఇప్పించడానికి ఇబ్బందులు ఎదుర వుతాయి. గ్రామాల్లో సంచరిస్తూ వాహనాల్లో ఎరువుల, విత్తనాలు విక్రయించే వారి వద్ద కొనుగోలు చేయవద్దు. అలాంటి వారు తార పడినప్పుడు వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించాలి. వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలతో పం టలను సాగు చేసుకోవాలి.

– కృష్ణకాంత్, మండల వ్యవసాయ శాఖ అధికారి, నాగారం

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



యోగా చేస్తున్న యోగా గురువు చాడ పాపిరెడ్డి, డాక్టర్ ఊర రామ్మూర్తి

**తాళ్లగడ్డ (సూర్యాపేట) :** యోగాతోనే సం పూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతిఒక్కరూ తప్పనిసరిగా యోగా నేర్చుకొని ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఉంద్రుగొండ గిరిదు ర్గం చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి అన్నారు. ఆదివారం సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వ ర్యంలో పట్టణంలోని బ్రాహ్మణ కల్యాణ మం డపంలో ముందస్తు 11వ అంతర్జాతీయ యోగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ రోజుల్లో మానసిక, శ్వాసకు సంబంధించి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. ప్రతి వ్యక్తికి వ్యాయామం, యోగా చేయడంతో కండరాలు కదలిక వచ్చేసి శ్వాసకు సంబంధించిన ఇబ్బంది లేకుండా శరీరంలోని ప్రతి అణువణువూ రక్త ప్రస రణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దంత వైద్యులు నిర్మల్‌కుమార్, ఆయుర్వేదిక్ ఆయుష్ శాఖ అధికారి రాంప్రసాద్, సంత్ నిరంకార్ సంస్థ సూర్యాపేట అధ్యక్షురాలు కడారి సరళ, యోగా గురువు చాడ పాపిరెడ్డి, సాధకులు భాస్కరాచారి, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్, శేఖర్, మల్లారెడ్డి, గోరం ట్ల శ్రీనివాస్, మమత, కళ్యాణి, జ్యోతి, మంజుల, పద్మ, సుజాత, శ్రీదేవి, దివ్య, ఉమా, రజిత, బాణాల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మురళీకృష్ణ, ధన లక్ష్మి, అనిత, కవిత, కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.



యోగా విన్యాసాలు చేస్తున్న మహిళలు

### గంగాభవానీ జాతరకు దిష్టిపూజ

**ఆత్మకూర్ (ఎస్) :** మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో గల శ్రీ గంగాభవానీ మల్లికార్జునస్వామి ఆలయ జాతరకు ఆదివారం యాదవ కులస్తులు దిష్టిపూజ నిర్వహించారు. గ్రామంలో గల పురాతన దేవాలయాల స్థానంలో ఇటీవల నూతన ఆలయ నిర్మాణం చేపట్టి జాతర నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు. జాతర ఏర్పా ట్లలో భాగంగా దిష్టిపూజ నిర్వహించారు. కార్యక్ర మంలో ఉప్పల మల్లయ్య, గంగయ్య, అంజయ్య, దేవలింగం, కలంచర్ల చంద్రయ్య, సవనయ్య తదిత రులు పాల్గొన్నారు.



దిష్టి పూజలో పాల్గొన్న యాదవులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

**పెన్‌పహాడ్ :** మండల కేంద్రం లోని జెడ్పీ ఉన్నత పాఠశాల లో 1999–2000 విద్యా సంవ త్సరంలో పదోతరగతి విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థు లు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వ హించారు. వారు 25ఏళ్ల తర్వాత కలుసుకుని నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు ఒగ్గు రవి, భూక్య సైదా, చామకూరి వెంకటే శ్వర్లు, వెన్న సురేష్, ఒగ్గు ఆనంద్, దండెంపల్లి దేవేందర్‌గౌడ్, కర్నాటి శ్రీను, మండవ సైదులు, పానుగోతు రవి, జ్యోతి, భవాని, లక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళి



శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సభ్యులు

**సూర్యాపేట :** పట్టణంలో సూర్యాపేట పూర్వ విద్యా ర్థి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం మహాకవి శ్రీశ్రీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నల్లకుంట్ల అయోధ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మ దాబాద్ విమాన ప్రమాద మృతులకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. వారి ఆత్మలు శాంతించాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లికార్జున్ మాట్లాడారు. నవ యుగ, సమసమాజ స్థాపన వైతాళికుడు, మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు కన్న కలలను, ఆశయా లను నెరవేర్చేందుకు నడుంబిగించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శులు మద్దెల చం ద్రమౌళి, జిల్లెల ఇందిర, జనార్దన్, మధు, వీర బోయిన భగవాన్, కన్నాయాదవ్, శ్రీకాంత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాజ్యాధికారాన్ని సాధించాలి

**తిరుమలగిరి :** తెలంగాణలో బహుజన జెండా ఎగుర వేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి పులిగంటి చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి పలువురు నాయకులు మాట్లాడారు. పార్టీలకు అతీతంగా బీసీల చైతన్యమే పరమావధిగా ముందుకు వెళ్తు న్నట్లు తెలిపారు. 2028 సాధారణ ఎన్నికల్లో బీసీ సీఎం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. సాధా రణ సమితి ఎన్నికల్లో 42శాతం ఎన్నికలు రిజర్వే షన్లు అమలు చేసిన తర్వాతే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యద ర్శి సీహెచ్.సత్యనారాయణ, గిలకత్తుల రాముగౌడ్, కొత్తగట్టు మల్లయ్య, రామ్‌ప్రభు, ప్రవీణ్, యాద గిరి, శ్యామ్‌యాదవ్, అంజయ్య, వేణుగౌడ్, శ్రీనివాస్, ప్రకాష్, రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

### చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు

**అర్వపల్లి :** మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో లింగాలబండ వెనకవైపు పొలాల్లో విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తు లో వేలాడుతున్నాయి. పొలం దున్నడం, ఇతర వ్యవసాయ పనుల సందర్భంగా ఈ తీగలు తగిలి ప్రమాదాలు జరుగుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికం దే ఎత్తులోనే తీగలు ఉండడంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని వాపోతు న్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి తీగలను సరిచేయించాలని పలువురు రైతులు కోరారు.



కుంచమర్తి గ్రామశివారులో పొలంలో చేతికందే ఎత్తులో ఉన్న తీగలు

## విద్యార్థినికి నగదు బహుమతి అందజేత



విద్యార్థిని నిఖిలకు నగదు అందజేసి సన్మానిస్తున్న అరవింద్–శ్యామల దంపతులు

**పెన్‌పహాడ్ :** మండలంలోని దూపహాడ్ గ్రామానికి చెందిన బొల్లెపల్లి మల్లికార్జున్–మమత దంపతుల కుమార్తె బొల్లెపల్లి నిఖిల గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చింది. అందుకు గాను గ్రామా నికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యం లో గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన బోయిళ్ల అరవిందు–శ్యామల దంపతులు రూ.10వేలు నగదు బహుమతిని ఆదివారం అందిం చారు. ఈ సందర్భంగా దాత అరవింద్ మాట్లా డుతూ.. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదివి గ్రామంలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి బహుమతిని అందిస్తామని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఉన్నతం గా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో విద్యా ర్థిని నిఖిల, దాత అరవిందు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఉద్యోగులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరిట హత్యాకాండను ఆపాలి

**ఆత్మకూర్ (ఎస్) :** ఆపరేషన్ కగార్ పేరిట కొనసా గుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలని, మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయి స్టులతో శాంతి చర్చలు జరపాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇం దిరాపార్క్ వద్ద జరిగే ధర్నా వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అణచివేసే కుట్ర పేరిట అమా యక ఆదివాసీలను హతమారుస్తుందన్నారు. ధర్నాకు మేధావులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకు లు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయా లని కోరారు. కార్యక్రమంలో అలుగువెల్లి వెంకట్ రెడ్డి, పోరండ్ల దశరథ, వెంకటకృష్ణ, దాసరి శ్రీను, నరసమ్మ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

**మహాధర్నాను జయప్రదం చేయాలి**

**నాగారం :** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపా లని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయ ప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని డి.కొత్తప ల్లిలో మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మోదీ ప్రభుత్వం కొనసాగిస్తున్న హత్యా కాండను తక్షణమే నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు. దేశంలో దండ కారణ్య ప్రాంతంలో సాయిధ పోలీసులతో పాటు, కేంద్ర పారామిలటరీ సాయిదా బలగాలతో క్యాంపు లు పెట్టి నిరంతరం కుంబింగ్ ఆపరేషన్లతో ఆదివాసీలను, మావోయిస్టులను అత్యంత క్రూరం గా హత్య చేయడం అత్యంత కూరమైన చర్యని అన్నారు. ఏడాదికాలంలో ఇప్పటికే 540మంది పైగా రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా హత్య గావింపబడ్డారని అన్నారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా నిర్మూలిస్తామని డెడ్‌లైన్ ప్రకటిస్తూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుం టున్నారని అన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు దండోలు ధనుంజయ్, సంపెట కృష్ణమూర్తి, కాసం వీరయ్య, రమేష్, కొండం నాగరాజు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



నాగారం : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

### దరఖాస్తుల ఆహ్వానం

**తిరుమలగిరి :** మండలంలోని అనంతారం మోడల్ స్కూల్‌లో పీజీటీ ఇంగ్లిష్, కామర్స్ సబ్జెక్టులు బోధన చేసేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసు కోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఇంగ్లిష్, కామర్స్‌లలో పీజీ పూర్తి చేసి బీఈడీ అర్హత ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ నెల 17న పాఠశాలలో డెమోకు హాజరు కావాలని కోరారు.

### రైతు భరోసాకు దరఖాస్తుల స్వీకరణ

**అర్వపల్లి :** మండలంలో నూతనంగా పట్టాలై ఈనెల 5 వరకు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పెండోట గణేష్ ఆదివారం తెలిపారు. భూమి పట్టాదారు పాస్‌పు స్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం, జీరాక్స్ ప్రతులను దరఖాస్తుతో జతచేసి ఆయా గ్రామాల ఏఈఓలకు ఈ నెల 20 వరకు అందజే యాలని సూచించారు.

### ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న ఉపేందర్‌రావు

**నాగారం :** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన అందే అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కుడు జంగిలి ఉపేందర్‌రావు ఆదివారం మృతు రాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి, 50 కేజీల బియ్యం, రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన ఎర్ర పారిజాత ఇటీవల గొంతు ఆపరేషన్ చేయించు కోగా ఆమెను పరామర్శించి, రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయ కులు నాగు వెంకన్న, పెరమాండ్ల జాన్‌వెస్లీ, కల్లెట్లప ల్లి రాములు, అందే బాలరాజు, లింగమల్లు, ఆకారపు సోమయ్య, ఆకారపు వెంకటయ్య, కల్లె ట్లపల్లి వెంకన్న, కడారి వెంకటయ్య, ఎర్ర రామన ర్సయ్య, సుందరయ్య, కృష్ణయ్య ఉన్నారు.

**నూతనకల్ :** మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పంతం సుభద్ర ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అనాథలైన మృతు రాలి పిల్లలకు గ్రామానికి చెందిన ఎక్సైజ్ సీఐ బిక్కి గుర్వయ్య ఆర్థిక సహకారం అందజేశారు. ఆదివారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.15వేల నగదు అందజేశారు. ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, కూసు సైదులు, బత్తుల తిరుమలేష్, బొజ్జ సైదులు, భోనగిరి లింగయ్య, పులుసు నాగేశ్వర్‌రావు, ఇరుగు రమేష్, బిక్కి పర మేష్ తదితరులు ఉన్నారు.

## ఆలయంలో వైభవంగా శతఘటాభిషేకం

**చివ్వెంల :** మండల పరిధిలోని ఉంద్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఆదివారం జ్యేష్ఠ మాసం సంద ర్భంగా శత ఘటాభిషేకం వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీమాన్ రవికుమారాచార్యులు, శ్రీమాన అరవిందాచార్యు లు, క్రిష్ణమాచార్యులు ప్రవచనాలతో మేళాతీర్థం, సరస్వతి పుష్కర తీర్థం వంటి పవిత్ర జలాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి శతఘటాభి షేకాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

## ప్రమాణస్వీకారానికి తరలిన ఆర్యవైశ్యులు



జెండా ఊపి వాహనాలను ప్రారంభిస్తున్న మహదేవ్

**తాళ్లగడ్డ (సూర్యాపేట) :** కోదాడ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారోత్సవానికి పట్టణం నుంచి ఆర్య వైశ్య సభ్యులు తరలివెళ్లారు. ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పట్టణంలోని బ్రాహ్మణ కల్యాణ మం డపం నుంచి కోదాడకు వెళ్లేందుకు వాహనాలను సుధాకర్ పీవీసీ కంపెనీ అధినేత మీలా మహదేవ్ జెండా ఊపి ప్రారంభించారు. వెళ్లిన వారిలో జిల్లా పొలిటికల్ చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనరసయ్య, జిల్లా కోశా ధికారి చల్ల లక్ష్మీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బం డారు రాజా, ఆర్యవైశ్య సంఘం నాయకులు రాచర్ల కమలాకర్, కక్కిరేణి చంద్రశేఖర్, దేవరశెట్టి సత్య నారాయణ మిట్టపల్లి రమేష్, చల్లా లక్ష్మ ప్రసాద్, గోపారపు రాజు, సోమ ప్రవీణ్‌కుమార్, గుండా శ్రీధర్, మహంకాళి సోమయ్య, కృష్ణ, వెంకన్న, శ్రీశైలం, లచ్చయ్య, రంగయ్య, వాస లక్ష్మీ నారాయణ, బచ్చు పురుషోత్తం ఉన్నారు.

### భూతగాదాలతో వ్యక్తికి గాయాలు

**మద్దిరాల :** భూ తగాదాలతో ఓ వ్యక్తికి గాయాల య్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని గుట్టకాడి తండా ఆవాసం శ్యాముల్ తండాలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎం.వీరన్న తెలిపిన వివ రాల ప్రకారం.. అన్నదమ్ముల కుమారులైన గుగు లోతు హుస్సేన్, గుగులోతు సైదులుకు గత కొన్ని ఏళ్లుగా భూ తగదాలు జరుగుతున్నాయి. హుస్సేన్ తన భూమిలో దుక్కి దున్నేందుకు వెళ్లగా సైదులు కుటుంబ సభ్యులతో కలిసి దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన హుస్సేన్‌ను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు. హుస్సేన్ ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన బోయలపల్లి రేఖ

**అర్వపల్లి :** హైదరాబాద్ లోని ప్రగతి భవన్‌లో ఆదివారం మహిళా కాం గ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు, రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకు రాలు డాక్టర్ బోయలప ల్లి రేఖ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమా ర్కను ఆదివారం కలిశారు. ఈ సందర్భం గా ఆయనకు పుష్పగు చ్ఛం అందజేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.



భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రేఖ